భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# పేకాట స్థావరంపై సీసీఎస్ మెరుపు దాడి




**భారత్ సమాచార్ నెట్, నిజామాబాద్ :** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు పేకాట స్థావరంపై సీసీఎస్ (CCS) పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఏసీపీ ఇన్‌చార్జ్ మస్తాన్ వాలి నేతృత్వంలో ఎస్సైలు గోవింద్, మహేష్, సిబ్బంది నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్జాపూర్ అటవీ ప్రాంతంలో అక్రమంగా కొనసాగుతున్న పేకాట స్థావరంపై దాడి చేశారు.

ఈ దాడిలో 12 మంది పేకాటరాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 31,410 నగదుతో పాటు 10 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నవీపేట్ ఎస్హెచ్ఓ (SHO)కు అప్పగించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

© 2026 Bharath Samachar